# 13

# ప్రతి దినము దేవునికి చోటిచ్చుట (4:13-17)

1987 నాటి హేమంత కాలము ప్రపంచములో జరిగిన కొన్ని ఆసక్తికరమైన సంగతులను అందించుచున్నది. రెండు ప్రత్యేకమైన సంగతులు మీ మనస్సులలో నిలుచునట్టుగా జ్ఞాపకం చేయాలనుకుంటున్నాను. మొదటిది, అక్టోబర్‌లో ఒక సోమవారమునాడు స్టాక్ మార్కెట్ ఐదువందల పౌండ్ల పాయింట్లను ఢీకొనుటను గూర్చినది, ఈ పరిస్థితికి ఎల్లెడలా జనులు తమ సంపదను కోల్పోయి తమ కలలు భగ్నమైనందుకు కలతపడిరి. స్టాక్ బ్రోకర్‌లు తమ వాణిజ్య వినిమయమంతా తలకిందలైనందుకు దిగ్భ్రాంతి చెందారు. మీడియా ఈ క్రాష్ ఎందుకు జరిగిందని అర్థం చేసుకోవాలని కొన్ని వారాలపాటు తమ ప్రయత్నాలపై ఏకాగ్రతను కలిగియుండింది. రెండవ పెద్ద విషయమేమనగా రోనాల్డ్స్ రీగన్ మరియు మిఖాయేల్ గార్బచేవ్ కావించిన "శిఖరాగ్ర సమావేశము." ఈ మీటింగ్‌నందు ఒక అణు ఒప్పందం జరిగింది. ఇది శాంతియుతమైన మార్గంలో ఒక మైలురాయిగా నిలిచింది. చివరికి ఈ ఒప్పందము అమెరికా, రష్యా ప్రభుత్వాలచే కూడ ఆమోదించబడింది, వాటిలో కొన్ని నేటికి నిలిచియున్నాయి. ఈ "అగ్రదేశాలు" ఒప్పందం కుదుర్చుకున్న ఈ 30 సంవత్సరాలలో ప్రతిసారీ ఆయుధాలమీద వెచ్చించడాన్ని అధికం చేయాలన్న సంకేతను సూచించింది. ఈ ఒప్పందం ఏం వివరిస్తుందంటే, ఇరువైపులూ తమ సైన్యాన్ని నూరుమందికి తగ్గించినా ప్రతి ఒక్కరు తమ యుద్ధ క్షిపణులను నాశనం చేసినా ప్రపంచాన్ని మూడు నాల్గు రేట్లుగా విధ్వంసం చేసేటటువంటి పరమాణు అస్త్రాలు యింకా వాళ్ళదగ్గర ఉంటాయి.

మనము చెప్పుకుంటున్న పాఠము ఆయుధాలు లేదా ఆర్థిక పరిస్థితులను ఉద్దేశించి చెప్పిన పాఠము కాదుకానీ ఈ సంఘటన కొన్ని వాస్తవాలను సూచిస్తున్నాయి. మొదటిది, మనము కలిగియున్న భౌతికమైన వస్తువులు ఏవైనా నేడుండి రేపు పోవును. రెండవది, మనం భౌతికమైన ఈ జీవితమును బాంబుల నీడలో జీవిస్తున్నాము మరియు భీతిని గొలిపే రాజకీయ ప్రపంచములో ఉన్నాము. స్పష్టంగా ఆ రెండు పాఠాలు మనస్సులో ఉంచుకొన్నప్పుడు జీవితము దానిలోనివన్ని మనము నమ్మకము ఉంచుకొనలేనివని మనము చూడగలము. మనము ఈ నిజాన్ని మన జీవితం యొక్క గొప్ప కొలబద్దపై చూడగలము, కానీ మన వ్యక్తిగత జీవితాలను గూర్చి ఏమిటి? "భవిష్యత్‌లో నీవు ఏమి అవ్వాలనుకుంటావు?" మనలను ఈ ప్రశ్న అడిగితే ఎలా సమాధానము చెప్పగలము? చదువా? వివాహమా? కుటుంబమా? లేదా దూరప్రాంత ప్రయాణమా? ఒక కొత్త కారా? సంపదా? ఎక్కడైనా ఈ ప్రశ్నలన్నింటిలో దేవుడు మరియు ఆత్మీయ ఆలోచనలు ఇమిడియున్నాయా? చాలామంది ప్రజలు తమ భవిష్యత్‌పై మాత్రమే మరియు భౌతికమైన ఆశలు నెరవేర్పుపై తమ దృష్టిని ఉంచుతారు! మనము భూసంబంధులుగా ఉండాలని ఇష్టపడతాము మరియు దేవునిని భవిష్యత్ ప్రణాళికలను బయట ఉంచుతాము.

4వ ఆధ్యాయం చివరన, యాకోబు "దేవుని చిత్తమును" చర్చించుచున్నాడు. ఇంతకు మునుపే ఈ అధ్యాయములో సంఘ సమస్యలు మరియు ఒకరికి వ్యతిరేకముగా ఒకరు

మాట్లాడుకోవటం గూర్చి మాట్లాడాడు. ఇప్పుడు యాకోబు "దేవుని చిత్తమును" గూర్చి చర్చించుటలో ఆ అంశములన్నింటిని ఒక చోట పెట్టెను. స్పష్టంగా చూసినట్లయితే దేవుని సంకల్పానికి బయట ఉన్న ఒక విశ్వాసి సమస్య కలిగించేవాడగును. ఈ నిజమనేది బైబిలు చరిత్రనుండి తీసుకున్న ఉదాహరణలచే వివరించబడింది: లోతు సొదొమ వెళ్ళాడు మరియు అతని కుటుంబము దాదాపు నాశనమైంది. దావీదు యొక్క వ్యభిచారము ఆయన కుటుంబానికి, ఆయన రాజ్యమునకు సమస్యగా మారెను. యోనా దేవుని యొద్దనుండి పారిపోవుటవలన దాదాపు ఓడను దానిలో ప్రయాణిస్తున్నవారు నాశనమైనంత పనిచేసింది. ఈ ప్రతి దృష్టాంతములో కూడ దేవుని సంకల్పమునకు వ్యతిరేకముగా ఒక చెడ్డ వైఖరి ప్రత్యక్షపరచబడింది.

మన గర్వమును మరియు స్వయం సంపూర్ణతను యాకోబు గద్దించునట్లు పరిశుద్ధాత్మ నడిపించెను. దేవునిని లెక్కలోనికి తీసికొనవలనని జీవితము కోరుతుండుటను మనము చూడాలని యాకోబు కోరుతున్నాడు. మనము మన నిత్య జీవితమునుండి దేవునిని మినహాయించలేము. అనగా మనము దేవుని సంకల్పమును గూర్చి చింత కలిగినవారమైయున్నామన్న విషయంవైపునకు యాకోబు మనలను నెట్టుచుండెను.

## దేవుని చిత్తమును నిర్లక్ష్యము చేయుట బుద్ధిహీనత (4:13-16)

మన దైనందిన జీవితాలలో దేవుని సంకల్పమును నిర్లక్ష్యము చేయడం ఎంత వెర్రితనమో మనం అర్థం చేసుకొనుటకు మనము ఎందుకు దేవుని ఖచ్చితంగా వినాలనే విషయంలో యాకోబు నాలుగు కారణాలను చూపెను. మొదటిది, మనము దేవుని సంకల్పమును ఆలోచించవలసిన అవసరముంది. *ఎందుకంటే, మనము జీవిస్తున్న జీవితము సంక్లిష్టమైనది కనుక.* 13వ వచనములో ఆయన ఈ విధంగా చెప్పుచున్నాడు, "నేడైనను రేపైనను ఒకానొక పట్టణమునకు వెళ్లి అక్కడ ఒక సంవత్సరముండి వ్యాపారముచేసి లాభము సంపాదింతము రండని చెప్పుకొనువారలారా," "ఆగండి, మీకు మీరు ఒక్కసారి వినండి" అని చెప్పుచున్నాడు. మన జీవితములను గూర్చి మనమే ఆలోచించుదాము: మనము కొంటున్నాము, అమ్ముచున్నాము, లాభము పొందుచున్నాము, ప్రతిరోజు మనము ఎన్నో కఠిన నిర్ణయాలు తీసుకుంటున్నాము. దేవుడు యాకోబు ద్వారా జీవిత వ్యవహారములను ఖండించుటలేదు కానీ దేవునిని సంప్రదించకుండా చేయటం ఎంత తిరుగుబాటు తనమో వివరించుచున్నాడు. దేవుని కలిగియున్న జీవితము అర్థవంతమైనది; ఆయన లేకుండా జీవితానికి అర్థము లేదు.

రెండవది, యాకోబు జీవితము సంక్లిష్టమైనదని మాత్రమే చెప్పుటలేదు కానీ అది *అనిశ్చయమైనదని* కూడా చెప్పుచున్నాడు. ఆయన ఈ విధంగా చెప్పుచున్నాడు, "రేపేమి సంభవించునో మీకు తెలియదు. మీ జీవమేపాటిది? మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారే" (4:14). వాక్యము, జీవితము అనిశ్చయమైనదని మనము తెలుసుకొనగోరుచున్నది (ఉదాహరణకు సామెతలు 27:1). యేసు ఈ విషయాన్ని ఆయన కథలో వివరించారు (లూకా 12:16-21). ప్రపంచము కూడ దానియొక్క మూసివేయబడిన దృష్టిలో ఈ ప్రాథమిక విషయాన్ని గ్రహించింది. సెనెకా అను రోమ్ తత్వజ్ఞాని ఈ విధంగా చెప్పాడు, "రేపనునది మన ఆధీనంలో లేనప్పుడు మనుష్యుడు తన జీవితమును గూర్చి ప్రణాళికలు చేయటం ఎంత వెర్రితనము?" జీవితం యొక్క పరిస్థితులు, మనకు తెలిసిన,

మనలను తెలుసుకున్న ప్రజలు, మరియు మనము ప్రతి రోజు చేస్తున్న సంఘటనలు ఈ సత్యం యొక్క వాస్తవికతను సూచించుచున్నది. మన భవిష్యత్ యొక్క అనిశ్చయతనుబట్టి మనము ఏమీ చేయకుండా కూర్చోవాలని యాకోబు చెప్పుటలేదు. మన ప్రణాళికలను మరియు మన భవిష్యత్ దేవునికి అప్పగించుకోవాలని ఆయన చెప్పుచున్నాడు. మనము మన జీవితమును దేవునికి అప్పగించుకొనినప్పుడు మాత్రమే మన భవిష్యత్‌ను గూర్చిన నిశ్చయితను కలిగియుంటాము.

తరవాత యాకోబు జీవితము అనిశ్చయమైనది ఎందుకంటె అది చాలా కొద్ది కాలము మాత్రమే ఉండునది అని *వివరించాడు.* 14వ వచనము తరువాతి భాగములో ఆయన ఈ విధంగా చెప్పాడు, "మీరు కొంతసేపు కనబడి అంతలో మాయమైపోవు ఆవిరివంటివారే." అతను యోబు రచనలలోని ఒక అలంకారమును అరువు తీసుకొనియున్నాడు (యోబు 7:9). కొన్నిసార్లు, ముఖ్యముగా బాధకరమైన రోజులలో, యోబునకు రోజులు అంతంలేనివిగా సాగుచున్నవని నేను నమ్ముచున్నాను. ఆయన వేదనలో, జీవితము ఎంత చిన్నదైనదో ఆయన తెలుసుకొనెను (యోబు 7:6; 8:9; 9:25; 14:1, 2). మితముగా సమయమును లెక్కించు మార్గములో మనకు జీవితము యింకను పెద్దగా, దేవునికి లెక్క ఒప్పించవలసిన విషయమును మరిపించునంత దీర్ఘకాల జీవితముగా కనిపించును. రోగులవలె కూర్చునవలెనని నేను చెప్పుట లేదు కానీ, మన జీవితమును గూర్చిన వాస్తవాన్ని గ్రహించవలసినవారమై యున్నాము. మన జీవితమును *ఖర్చుచేస్తూ,* వృథాచేసే బదులు మనము మన జీవితములను నిత్యమైన వాటిలో పెట్టుబడిగా పెట్టవలసిన వారమైయున్నాము. దేవుని చిత్తమునకు విధేయులై ఉండుటవలన మనము మన జీవితాలను పెట్టుబడిగా పెట్టగలము.

నాలుగవది, 16వ వచనములో ఎట్లు మనుష్యుడు తన దోషములను దాచుటకు ప్రయత్నించునని యాకోబు ఉదహరిస్తాడు. "ఇప్పుడైతే మీరు మీ డంబములయందు అతిశయపడుచున్నారు యిట్టి అతిశయమంతయు చెడ్డది" అని చెప్పుచున్నాడు. మన బలహీనతలను మరియు అభద్రతా భావాలను కప్పిపుచ్చుకొనుటకు మన డంబములు పలుకుదుము. భవిష్యత్తుని గూర్చి మనము ఏమి చేస్తాము? ఆ భవిష్యత్తులోనికి చూచుటకు గాని లేదా దాని పై నియంత్రణ కలిగియుండటానికి గాని మనవద్ద శక్తిలేదు. మన డంబములతో మనకున్న సమస్య ఏమిటంటే మనలను మనము దేవునియొక్క స్థానంలో ఉంచుకొంటాము. ఇట్టిది మనము దేవునిని లెక్కలోనికి తీసుకొనకుండా మేము భవిష్యత్తులో అది చేస్తాము ఇది చేస్తాము అని చెప్పుటద్వారా చేయుచున్నాము. చాలా స్పష్టంగా మరియు సహజంగా యాకోబు – *అటువంటి డంబము పాపమని* చెప్పుచున్నాడు!

ఒకడు సంవత్సరముల తరబడి తన జీవితములో నేర్చుకొనిన పాఠములను బట్టి దేవుని సంకల్పాన్ని నిర్లక్ష్యం చేయుట ఎంత వెర్రితనమో ఆలోచిస్తాడు, ఇట్టిది ఒక దిట్టమైన అడవిలో గైడ్‌లేకుండా వెళ్ళటం లేదా తుఫానుతో కూడిన సముద్రములో ఎటువంటి సూచనలేకుండా ప్రయాణించడాన్ని పోలియుంది. చాలా కొద్దిగా మరియు కనికరముతో కూడిన వాక్యములో జీవితము పట్ల మన వైఖరి ఏమైయుండాలో చెప్పుచున్నాడు: "కనుక – ప్రభువు చిత్తమైతే మనము బ్రదికియుండి యిది అది చేతమని చెప్పుకొనవలెను" (4:15). ఈ వాక్యమును మనము ఆలోచించకుండానే ఆచార విధి ప్రకారముగా, విశదపరచు సూత్రంగా వల్లించుటకు అప్పుడప్పుడు యాకోబు ఇవ్వలేదు. ఇది హృదయ దృక్పథమైయుండాలని చెప్పుచున్నాడు.

ప్రత్యక్ష్యంగానో, పరోక్షంగానో అది మన జీవిత ప్రణాళికలలో మరియు క్రమపరచుటలో దేవునికి సరియైన స్థానమును యిచ్చును.

## దేవుని చిత్తమును నిర్లక్ష్యముచేయుట పాపము (4:17)

యాకోబు 4:17 అనునది దాదాపు అందరి సువార్తికులచే ఉపయోగించబడేడి విల్లుగా యుండినది. "మేలైనదిచేయ నెరిగియు ఆలాగు చేయనివానికి పాపము కలుగును" అని యాకోబు చెప్పినప్పుడు ఆయన ఏ విషయమును గూర్చియైన సహోదరులపై కొరడా జులిపించుటకు ఒక వచనాన్ని ఇచ్చెను. ఇది ప్రత్యేకముగా ఏ అంశములపైన అనగా, ఆరాధించుట, ఆత్మలను రక్షించుట మొదలగునవి ప్రసంగించుచున్న ఏ సువార్త విషయంలోనైన నిజం అవుచున్నట్టుగా కనబడుచున్నది. ఈ విధంగా వచనమును ఉపయోగించుట న్యాయబద్ధమును మరియు గురియైనది కూడ అయి ఉండవచ్చు; కానీ యాకోబు యొక్క ఉద్దేశము అది కాదని నేను నమ్ముచున్నాను.

17వ వచనాన్ని 13-16 వరకు చెప్పబడిన హెచ్చరికలకు ముగింపుగా తీసుకొనవచ్చు. తమ ఆలోచన లేమివలన తప్పిదములు చేసిన వారికి యాకోబు వ్రాస్తున్నాడు. వారు తమ దైనందిక జీవితమునుండి దేవునిని తీసివేసిరి. వారుచేయుచున్నది తప్పులు కాదు, కానీ, దేవునిని ఆయన సంకల్పమును పరిగణలోనికి తీసుకొనుటలో వారి నిర్లక్ష్యము తప్పు. అదేవిధంగా అటువంటి ఉచ్చులో పడుట మనకంత కష్టమైన పనేమికాదు. జీవితము వేగంగాను, చిక్కులమయంగాను, భారముగాను అవుతుంది. వీటిని అధిగమించడానికి, విజయవంతమగుటకు ఏ మార్గములో ముందుకెళ్లి మనం ఏం చేద్దామని ప్రణాళికలు చేస్తాము. దేవునిపై నమ్మకమును దేవునిపైనుండి మనవైపుకు దృష్టిని మార్చుకుంటాము. యాకోబు వారి యొక్క నిర్లక్ష్యాన్ని మరియు గూఢంగా మన నిర్లక్ష్యాన్ని చూపించాడు. మన మార్గములలోని పొరపాటులను తప్పక చూడాలని యాకోబు నొక్కి చెప్పాడు. ఈ వచనాన్ని ఫిలిప్పీ తర్జుమా చాలా చక్కగా విషయాన్ని వివరించినట్టుంది. ఆయన తర్జుమా, "సందేహము లేకుండా పైన చెప్పబడిన సిద్ధాంతమును అంగీకరించుము, ఒక మనుష్యుడు మేలైనది ఎరిగి దానిని చేయుటలో విఫలమైతే అతని విఫలము పాపమని గుర్తుంచుకొనుడి" అని చదువబడుతుంది.

## ముగింపు

జీవితము దేవుడిచ్చిన బహుమానం. అది ఆయన మహిమకే ఉపయోగించవలసినదైయుంది. "ఇదంతయు వినిన తరువాత తేలిన ఫలితార్థమిదే; దేవునియందు భయభక్తులు కలిగియుండి ఆయన కట్టడలననుసరించి నడుచుచుండవలెను, మానవకోటికి ఇదియే విధి" (ప్రసంగి 12:13) అని చెప్పుట ద్వారా సొలొమోను తలపై మేకును కొట్టాడు. దేవుని సహాయం లేకుండా భవిష్యత్ ప్రణాళికలను చేయుట అనే తప్పును చేయుటకు మనలను మనము అప్పగించుకోలేము.